**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె.లక్ష్మణ్**

**ఎమ్.ఏ.సి.ఎమ్.ఏ.నెం.1564/2006**

**తీర్పు:-**

మోటారు ఏక్సిడెంట్లు క్లెయిమ్ ట్రిబ్యూనల్ –కం–జిల్లా జడ్జి నిజామాబాద్ (క్లుప్తంగా ట్రిబ్యునల్, జారీ చేసిన తేది.16-03-2006 నాటి ఓ.పి.నెం. 289/ 2022 తీర్పు మరియు డిక్రీ వలన వ్యధితులైన పిటిషనన్లు ప్రస్తుత అప్పీలును వేసినారు.

2. రాజేంద్రకుమార్ చనిపోయిన కారణముగా రూ.10,00,000/-లు పరిహారము కోరుతూ, యజమాని మరియు రిజిస్ట్రేషన్ నెంబరు .ఏపి.25/టి4645 కల్గిన లారీని ఇన్సూరెన్సు చేసిన , ప్రతివాదులు నెం .లు 1 మరియు2లపై అప్పీలు దారులు - పిటిషనర్లు యొక్క క్లెయిమ్ పిటిషన్ ను, పైన పేర్కొన్న తీర్పును చూడగా ట్రిబ్యునల్ కొట్టి వేసినది.

3. అప్పీలుదారులు- పిటిషనర్ల ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ .వి.రవి కిరణ్ రావును , ప్రతివాది నెం .2 ఇన్సూరెన్స్ చేసినావాది ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ ఎస్ . అగస్త్య శర్మ అలకించబడినారు. తేది .29-06-2016 నాటి ఈ కోర్టు ఉత్తర్వు చూడగా , ఉపేక్ష కారణంగా, ప్రతివాది నెం.1కు వ్యతిరేకంగా ఈ కోర్టు అప్పీలును కొట్టివేసిందని గురించుట

సముచితము.

4. అప్పీలు దారులు పిటిషనర్ల ప్రకారం , తేది.22-11-2000న భోధన్ లో తన తల్లి దండ్రులను కల్సుకున్న తర్వాత మరియు , సుమారు రాత్రి 10.00 గంటలకు సదాశివ నగర్ లోని తన స్నేహితుణ్ణి కలసి , పి. రాజేంద్ర కుమార్, సదా శివ నగర్ గ్రామం నుండి హైదరాబాద్ వెళ్ళుటకు ప్రవేట్ బస్సు కోసం ఎదురుచూస్తుండగా , ఎపి.25/టి-4645 రిజిస్ట్రేషన్ నెంబరు గల లారీని నడుపుతున్న డ్రైవరు దురుసుగా మరియు నిర్లక్ష్యంగా నడుపుట వలన మరియు వేగంగా వచ్చి అతనిని ఢీకొట్టుట వలన, అతను చనిపోయేను. మృతుడు 29 సం,,ల వయస్కుడు , మరియు ఇంజనీరుగా పనిచేస్తూ నెలకు రూ.లు8000/- సంపాదించుచుండెను. మృతుడు చనిపోవుట వలన , అప్పీలుదారులైన భార్య, కొడుకు, తల్లి తండ్రులు మరియు సోదరుడు ఆధారమును కోల్పోయినారు , అందువలన, 1988 మోటారు వాహనముల చట్టం , సెక్షన్ 166 క్రింద, ప్రతివాదులు 1 మరియు 2 లుగా ఉన్న లారీ యజమాని మరియు భీమా సంస్థ పైన , రూ.10.00 లక్షల పరిహారమును కోరుతూ క్లెయిమ్ వేసినారు.

5. లారీ యజమానియైన ప్రతివాది నెం .1 ట్రిబ్యునల్ ముందు *ఏకపక్షముగా ఉండినాడు (ఎక్స్ పార్టీ)*

6. అప్పీలుదారులు చేసిన క్లెయిమ్ ను , ప్రతివాది నెం .2 భీమా సంస్థ త్రోసి

పుచ్చుచూ వ్రాత పూర్వక వాంగ్మూలమును దాఖలు చేసెను . ప్రతివాది నెం .2 ప్రకారం ఎఫ్.ఐ.ఆర్ ఇ.ఎక్స్.ఎ-1లో వాహనం నెంబరు పేర్కొన్నబడలేదు. 'కనుగొనబడలేదు' అను కారణముపై, దర్యాప్తు జరిపిన తరువాత, ఎఫ్.ఐ.ఆర్ ను మూసి వేస్తూ తుది నివేదిక దాఖలు చేసినారు. ఎఫ్ఐఆర్ లో 'లారీ' అను పదంను పేర్కొనుటను సాకుగా తెలుసుకొంటూ , ఒక సంవత్సరం గడిచినాక, పిడబ్ల్యు-2 మరియు పోలీసుల సాయంతో సదరు వాహనం /లారీ నెం. ఎపి.25/టి-4645 ను అందులో దూర్చి వారని , కూడా ప్రతివాదన చేసినారు . ఆరోపిత ప్రమాదంలో ప్రమేయ మున్న వాహనం సదరు లారీకాదని మరియు వాహన డ్రైవరు పి.డబ్ల్యు-2 మరియు పోలీసుల సాయంతో , ప్రతివాది నెం .2 భీమా సంస్థ నుండి పరిహారమును పొందాలను ఉద్దేశ్యంతో సాక్ష్య పత్రములను సృష్టించుట ద్వారా పైన పేర్కొన్న క్లెయిమ్ దరఖాస్తును దాఖలు చేసెనని , మరియు అప్పీలు దారులను ఏవిధమైన పరిహారము చెల్లించనవసరం లేదని మరియు దానిపై వచ్చిన క్లెయిమును కొట్టి వేయవలెనని ప్రార్థించెను.

7. మౌఖిక మరియు సాక్ష్య పత్రముల రెండింటి మొత్తం సాక్ష్యమును విశ్లేషించినా మీదట, ప్రమాదములో ప్రతివాది నెం .1 వాహనము యొక్క ప్రమేయమును ఋజువు చేయుటలో అప్పీలుదారులు -పిటిషనర్లు విఫలమైనారు. అను కారణముపై, సదరు క్లెయిమ్ పిటిషన్ను (ఒ.పి.నెం.289/2002) ట్రిబ్యునల్ కొట్టివేసినది మరియు అందువలన

చట్టంలోని నిబంధనల క్రింద ఏవిధమైన పరిహారమునకు వారు అర్హులు కారు.

8. ఇ.ఎక్స్.ఎ–1 ఎఫ్ఐఆర్, ఎ–4 చార్జిషీట్, బి–1, దర్యాప్తు నివేదిక , సి.ఆర్.పి.సి. సెక్షన్ 161 క్రింద పి.డబ్ల్యు–2 యొక్క వాంగ్మూలము, క్రిమినల్ కేసులో పి .డబ్ల్యు.2 యొక్క వాంగ్మూలలు మొదలగు వాటితోపాటు మొత్తం రికార్డు పరిశీలన మీదట , మృతుడు ప్రమాదంలో మరణించినది వివాదంలో లేదు . ఇ.ఎక్స్.ఎ–1 ఎఫ్.ఐ.ఆర్.లో వాహనం నెంబరు పేర్కొనబడలేదు, మరియు 'లారీ' యని పేర్కొనబడినది. ఒప్పుకున్నట్లు గానే పోలీసు ద్వారా సదరు ఎఫ్ఐఆర్ మూసి వేయబడినది , కనుగొనబడ లేదు . అను కారణములపై ఎఫ్ఐఆర్ ను మూసివేస్తూ తుది నివేదికను వారు దాఖలు చేసినారు . మృతుని కుటుంబం తనకు తెల్సునని , బోధన్, షక్కర్ నగర్ ఎన్ .ఎస్.ఎఫ్. ఫ్యాక్టరీ లో మృతుని తండ్రి మరియు తాను సహ ఉద్యోగుని మరియు వారు ఎన్ .ఎస్.ఎఫ్. కాలనీలో ఉంటునట్లు , మరియు మృతుని ఢీ కొట్టిన వాహనంలో తాను కూడా ప్రయాణించినట్లు, పి.డబ్ల్యు.–2 టి.పూర్ణచంద్ర రావు వాంగ్మూల మిచ్చేను. అంగీకరించినట్లుగా మిస్టర్ కక్కెర రఘు శెట్టి అనునతడు ఇచ్చిన ఫిర్యాదుపై ఇ .ఎక్స్.ఎ–1 ఎఫ్ఐఆర్ నమోదు చేయబడినది . సదరు ఎఫ్ఐఆర్ లో వాహన నెంబరు పేర్కొనబడలేదు . మరియు కేవలం 'లారీ' యని పేర్కొనబడినది . 'కనుగొనబడలేదు' అనుకారణముపై పోలీసు ఎఫ్ఐఆర్ ను మూసివేయుట మరియుమరియు తుది నివేదిక దాఖలు చేయబడుట కూడా గురించ వల్సియున్నది.

9. ‘కనుగొనబడలేదు’ అను కారణముపై పోలీసు వారు ఇ.ఎక్స్.ఎ-1 ఎఫ్ఐఆర్ ను ముగించి తుది నివేదిక ఇచ్చినప్పటికీ , తేది.06-11-2001 నాడు పోలీసు సమక్షంలో డ్రైవరు – ముసఫిర్ లొంగిపోయిన కారణంగా , వారు కేసును తిరిగి తెరిచినట్లు ఇ.ఎక్స్-ఎ4తో చార్జిషీటులో పేర్కొనబడినది . తేది అనునది పూరించకుండా ఉంచి , మరియు తరువాత దానిని 06-11-2001గా వ్రాయబడెందని గురించవల్సి యుండును . ఇ.ఎక్స్.ఎ-4 –చార్జిషీటు ప్రకారం , 06-11-200న లారీ డ్రైవరు దర్యాప్తు అధికారి ముందు లొంగిపోయినట్లు , తన గుర్తింపు వివరములు వెల్లడించినట్లు మరియు నేరము చేసినట్లు స్వేచ్ఛా పూర్వకముగా ఒప్పుకొనెను . లారీ డ్రైవరును దర్యాప్తు అధికారి అదుపులోనికి తీసుకున్నట్లు, మరియు సదరు నేరము బైయిలు పై విడుదల చేయబడినట్లుగా కూడా ఇ.ఎక్స్.ఎ-4 వెల్లడించును. ప్రమాదం జరిగిన పూర్తిగా ఒక సంవత్సరం తరువాత , సదాశివ నగర్ పోలీసు ముందు లారీ డ్రైవరు స్వచ్ఛంధంగా లొంగిపోయినట్లు మరియు నేరము చేసినట్లు ఒప్పుకొన్నట్లు ఇ.ఎక్స్.ఎ4 ఇంకా వెల్లడించుచున్నది.

10. ప్రమాదం జరిగిన రోజున తాను ప్రమాదం జరిగిన లారిలో ప్రయాణం చేసినట్లు మరియు బోధన్ ఎన్.ఎస్.ఎఫ్. కాలనీ లోనే ఉంటున్న మృతుని తండ్రి తన సహ ఉద్యోగియని పి.డబ్ల్యు-2 వాంగ్మూలమిచ్చెను. కానీ, పూర్తిగా ఒక సంవత్సరం పాటు ఆయన నోరు విప్పలేదు, మృతుని చావు గురించి అతనికి తెలియదనుట అతని వాదన కాదు. అందువలన,

పూర్తిగా ఒక సంవత్సరం పాటు పి .డబ్ల్యు.1 యొక్క నోరు విప్పకుండుట అనుమానాలని కల్గించ్చును. మృతుడు మరియు అతని కుటుంబము ఉంటున్న, బోధన్ లోని ఎన్.ఎస్.ఎఫ్. కాలనీ నుండి సదా శివానగరులో ప్రమాదం జరిగిన స్థలానికి ఒప్పుకున్నట్లు గానే 60 కిలోమీటర్లు మృతునికి అతని కుటుంబానికి పి .డబ్ల్యు.2 తెలియని వ్యక్తి కాదని ఒప్పు కొనబడినదేమృతుని తండ్రి పి .డబ్ల్యు-2 లు సహ ఉద్యోగులు మరియు అదే కాలనీలో ఉంటున్నారు. పి.డబ్ల్యు-2 మరియు ఎల్ -7గా పేర్కొన్న గోపాల్ అనునతని వాగ్మూలములను ప్రమాదంలో మృతుడు గాయబడినట్లు మరియు ఆ తర్వాత చనిపోయినట్లు తెలియాజేయును కానీ , వెను వెంటనే ప్రమాదం తర్వాత గానీ , ఆ తర్వాత గానీ, వారు ఎటువంటి ఫిర్యాదు చేయలేదు . కనుగొనబడలేదు అనుకారణముపై ఇ.ఎక్స్.ఎ-1- ఎఫ్ఐఆర్ మూసి వేయబడిన పూర్తి ఒక సంవత్సరం తర్వాత , ప్రమాద వాహనం డ్రైవరు, 06-11-2001న పోలీసుల ముందు లొంగిపోయి , నేరము చేసినట్లుగా స్వచ్ఛంధంగా ఒప్పు కొనెను .అందువల్ల, డ్రైవర్ లొంగిపోవడం , దాదాపు ఒక సంవత్సరం పాటు పిడబ్ల్యు -2 నిశ్శబ్దంగా ఉండటం ప్రమాదము కారణమైన లారీ నెం . ఎ. పి. 25టి 4645 ప్రమేయం ఉందన్న అనుమానాన్ని కలిగిస్తుంది .పిడబ్ల్యు. 2 సాక్ష్యము ప్రకారం , అతను మరణించిన వ్యక్తి తండ్రి సహచరుడు , ముఖ్యంగా, మరణించిన కుటుంబం నివసిస్తున్న అదే కాలనీలో నివసిస్తున్నారు .ప్రమాదముం జరిగిన రోజున తాను ప్రమాదము

వాహనంలో ప్రయాణిస్తున్నానని ఆయన చెప్పారు .అందువల్ల, పిడబ్ల్యు. 2 దాదాపు ఒక సంవత్సరం పాటు మౌనంగా ఉండి , ఆ తరువాత ముందుకు వచ్చి పైన పేర్కొన్న విధంగా డిపాజిట్ చేసింది.

11. అంశాన్ని సరిగా దర్యాప్తు చేయకుండానే , లారీ డ్రైవరు యొక్క నేరాంగీకారమును ఒప్పుకున్నారు, అది కూడా ఒక సంవత్సరం తర్వాత మరియు తదుపరి దర్యాప్తు చేయకుండా , లొంగుబాటును స్వీకరించారు , చేసినట్లుగా చెపుతున్న నేరము బెయిలు ఇవ్వదగినదను కారణముపై డ్రైవరు విడుదల చేసినట్లుగా , ఇ.ఎక్స్-ఎ1 మరియు ఏ-4 ఎఫ్ఐఆర్ మరియు చార్జి షీటు లను బట్టి కన్పించుచున్నది . నేర వాహనమును కనిపెట్టుటకు చాలా ప్రయత్నించినట్లు , చాలా కాలం తర్వాత మాత్రమే వాహన డ్రైవరును పట్టుకోగలిగాయని, అందువలన మృతురాలి భార్య ఎల్.డబ్ల్యు.6 (పిడబ్ల్యు.2) ఎల్ డబ్ల్యు.7 గోపాల్ మరియు ఎల్ డబ్ల్యు .8 ఎమ్.ఎ.బారీ లను ప్రశ్నించిన తరువాత పోలీసు చార్జిషీటు వేసినట్లు, సదరు జాప్యమునకు, అప్పీలు దారులు– పిటిషనర్లు ఇచ్చిన ఒక్క సంజాయిషీ.

12. పైన పేర్కొన్న చర్చ దృష్ట్యా, మరి ప్రత్యేకంగా, పి.డబ్ల్యు-2 యొక్క ప్రవర్తన చాలా అనుమానాస్పదంగా ఉన్నదిఅందువలన , అతని సాక్ష్యము నమ్మరానిది మరియు విశ్వసించుటకు అర్హమైనది కాదుమొత్తము సాక్ష్యమును , మౌఖిక మరియు సాక్ష్య పత్రముల రెండింటి యొక్క విశ్లేషణ మీదట , ప్రతివాది నెం .1 వాహనం యొక్క , ప్రమాదంలోని

ప్రమేయమును రుజువు చేయుటలో అప్పీలు దారుడు విఫలమైనట్లు మరియు ఎటువంటి పరిహారమునకు వారు అర్హులు కారని ట్రిబ్యునల్ నివేదిక ఇచ్చినది.

13. బోడిగే పద్మ మరియు మాకుల శంకర్ 1లో ఈ కోర్టు తీర్పులోని ముఖ్య సూత్రమును సూచించూచా , ఫిర్యాదు చేయుటలో జాప్యము **పరిహారము కోరుటకు ప్రమాదకరము కాదని , అప్పీలుదారుల ప్రాజ్ఞ న్యాయవాది** వాదించెను వాస్తవమునకు , సదరు కేసులో 01-02-1997లో ప్రమాదము జరిగినది, మరియు మర్నాడు అనగా 02-02-1997 ఫిర్యాదు చేయబడినది . ఎఫ్ఐఆర్ లోని ఫిర్యాది అనిశ్చిత పరిస్థితులో ఉండుట వలన, ఎఫ్ఐఆర్ లో నేర వాహనము యొక్క నంబరు పేర్కొనబడలేదు మరియు నేర వాహనము యొక్క నంబరు గుర్తించు స్థితిలో లేనందు వలన ఎఫ్ఐఆర్ లో నేర వాహనము నెంబరు పేర్కొనబడలేదు . ఈ వాస్తవాలను పరిగణనలోనికి తీసుకున్న న్యాయస్థానం , ఆరోపణ పత్రం దాఖలు చేయుటలో జాప్యానికి సంబంధించి మరియు పరిహారమును తిరస్కరించుటలో ట్రిబ్యూనల్ నమోదు చేసిన నివేదిక తప్పు అని అభిప్రాయపడింది. ప్రమాదం జరుగుట గురించి అన్నీ వివరములు మరియు ప్రత్యేకసాక్షము పేర్లు ఎఫ్ .ఐ.ఆర్ వుండాల్సిన అవసరం లేదని ఈ కోర్టు తీర్పు చెప్పియున్నది.

మోటారు వాహనముల చట్టము క్రింద పరిహారం కేసులలో సాక్షుల సాక్ష్యములను మదింపు చేయుటకు సంగ్రహమైన పద్ధతి ఆలోచించబడినది క్లెయిమ్ కేసులలో , సకారణ సందేహమును మించిన ప్రమాణము ద్వారా, ప్రమాద ఘటన వాస్తవాన్ని ఋజువు చేయవల్సిన అగత్యము లేదు .

ట్రిబ్యునల్ అంశము యొక్క విశాలమైన మరియు విపులమైన దృష్టి కోణమును తీసుకొనవలెను మరియు ప్రమాదం జరుగుట గురించిన ప్రతి ఒక్క అంశమును నిశితంగా ఋజువు చేయవల్సిన అవసరం క్లెయిమ్ దారులకు లేదు. (1. 2012 (5) ఆల్ట్ 559)

14. కానీ, ప్రస్తుత కేసులోని వాస్తవములు మరియు పరిస్థితులు అన్ని కలిపి భిన్నంగా ఉన్నాయి. సదరు కేసులో 01-02-1997 న ప్రమాదం జరిగినప్పటికీ, ఫిర్యాదు మాత్రం మర్నాడు అనగా 02-02-1997న నమోదు చేయబడినది . ఎఫ్ఐఆర్ లో వాహనం నెంబరు కూడా పేర్కొన్నబడలేదు . ప్రస్తుత కేసులో, 22-11-2000న సుమారు రాత్రి 10.30 గంటలకు జరిగినది, మరియు 23-11-2000న అనగా మర్నాడు ఫిర్యాదు చేయబడినది మరియు అదే రోజున ఉదయం 7.00 గంటలకు నమోదు చేయబడినది . ఫిర్యాదులో వాహనం నెంబరు పేర్కొనబడలేదు . తర్వాత, కనుగొనబడలేదు 'అను కారణం మీద సదరు ఎఫ్ఐఆర్ ను పోలీసులు మూసివేసినారు . ప్రమాద వాహనంలో ప్రయాణికుడిగా, పేర్కొంటున్న, మృతుని తండ్రి యొక్క సహ ఉద్యోగి మరియు అదే కాలనీ నివాసియైన పి .డబ్ల్యు-2 పూర్తిగా ఒక సంవత్సరం మౌనంగా ఉన్నాడు . ఒక సంవత్సరం తర్వాత, పోలీసు సమక్షంలో లారీ డ్రైవరు లొంగిపోయిన తర్వాత మాత్రమే పోలీసు కేసును తిరిగి తెరిచారు మరియు నేరము చేసినట్లు తనంతట తానే ఒప్పు కోనెను . మొత్తం కేసును పోలీసులు సరిగా దర్యాప్తు చేయకుండానే ఇ .ఎక్స్ ఎ -4 చార్జిషీటు దాఖలు చేసెను . పైన చర్చించినట్లుగా, పిడబ్ల్యు-2 యొక్క ఎల్ .డబ్ల్యు-7 గోపాల్, మరియు ఎల్ .డబ్ల్యు-8

ఎమ్.ఎ.బారీల యొక్క ప్రత్యేకించి పి.డబ్ల్యు-2 యొక్క మౌనం అనుమానం కలుగచేస్తున్నది మరియు అతని సాక్ష్యం

నమ్మదగినది కాదు మరియు విశ్వసించదగినది కాదు. పై తీర్పులోని ఈ కోర్టు తీర్పు చెప్పిన ముఖ్య సూత్రము ప్రస్తుత కేసుకు అన్వయించదు.

పై తీర్పులోని ఈ కోర్టు తీర్పు చెప్పిన ముఖ్య సూత్రము ప్రస్తుత కేసుకు అన్వయించదు.

15. పై చర్చ దృష్ట్యా , మొత్తం సాక్ష్యమును విశ్లేషించిన మీదట , ఆరోపిత ప్రమాదంలో ప్రతివాది నెంబరు -1 యొక్క వాహనం యొక్క ప్రమేయమును ఋజువు చేయుటలో అప్పీలుదారులు - పిటిషనర్లు విఫలమైనట్లుగా ట్రిబ్యునల్ సరిగానే తీర్పు చెప్పినది, అందువలన ఎటువంటి పరిహారమునకు వారు అర్హులు కాజాలరు .అందువల్ల, ట్రిబ్యునల్ పేర్కొన్న అంశాలపై నమోదు చేసిన ఫలితాలతో ఈ కోర్టు గుణాగుణములు చెందుతోంది.

16. ఫలితంగా ట్రిబ్యునల్ 2002లోని ఒ. పి. నెం. 289లో 16.03.2006న ఇచ్చిన తీర్పును, డిక్రిని ధృవీకరిస్తూ అప్పీల్ను కొట్టివేసింది . కానీ, ఖర్చుల కొరకు ఉత్తర్వు లేదు.

ఆ క్రమంలో, ఇతర దరఖాస్తులు ఏమైనా ఉంటే అవి ముగించబడినవి.

**న్యాయమూర్తి, కె.లక్ష్మణ్**

**ఫిబ్రవరి 06, 2020**